నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 07 ఏప్రిల్ 2025 | పేజీలు 8


## బీజేపీలోకి చేరిన మహిళా న్యాయవాది కావేరి శిరీష



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై మహిళా న్యాయవాది కావేటి శిరీష.. బీజేపీ నేతలు సురేష్‌రెడ్డి, మిడతల రమేష్‌ల నాయకత్వంలో సంస్థాపన దినోత్సవం సందర్భంగా బీజేపీ సభ్యులుగా చేరారు. మూలపేటలో మహిళలు ప్రధానంగా బీజేపీలో క్రియాశీల రాజకీయాలు చేయడాన్ని గమనించి బీజేపీ సిద్ధాంతం కోసం.. మోడీ అనుసరిస్తున్న విధానాల కోసం బీజేపీలో సమయం ఇచ్చి పని చేసేందుకు ముందుకు వచ్చానని శిరీష ఈ సందర్భంగా పేర్కొన్నారు.







### సాయిబాబా రథోత్సవంలో

## వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ పక్కనున్న సాయిబాబా స్వామి రథోత్సవంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంప తులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు.. బాబా రథోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన గంధపు కలశాలను తీసుకొని ఆలయ ప్రాంగణంలో ప్రదిక్షణలు చేశారు. బాబావారి సన్నిధిలో హారతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం.. వేమిరెడ్డి దంపతులు రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన గుడి హరికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పవిత్ర పినాకిని నదిలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం శ్రీ సైకత లింగేశ్వరుని దగ్గర జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు, నైవేధ్యాలు జరిగినాయి.

– నెల్లూరు, మేజర్‌న్యూస్ :



### శ్రీ రామ.. ఓ రామ..

## నీ నామం ఎంతో రుచిరా...

### రంగడి సన్నిధిలో నవమి సంబరాలు

**నింగినేల తడిచింది.. ఊరువాడ ఉత్తేజాన్నిచ్చింది.. శ్రీరామనవమితో పుడమి పులకించింది.. జన సముద్రమై వీధులలో రామ నామంతో హనుమదండులా కదిలివచ్చారు. ముసలి ముతక నుంచి చిన్నారుల వరకు శ్రీరామ నవమి సందర్భంగా తనభక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. జిల్లా మొత్తం మీద ప్రతి ఊరిలో, ప్రతి నగరంలో, ప్రతి పట్టణంలో రామాలయాల్లో కన్నుల పండుగలా శ్రీరామ నవమి వేడుకలు పులకింపజేశాయి. రామనామంతో రామాలయం ఉన్న ప్రతి చోట అన్నప్రసాద వితరణతో భక్తులు తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.** - వివరాలిలా ఉన్నాయి.



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరం రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాధ స్వామి వారికి మరియు సీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీరామచంద్ర స్వామి వారికి తిరుమంజనం, ఉదయం 10.30 గంటలకు శ్రీరామ అవతార ఘట్ట పురాణ పతనం,11 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణం, సాయంత్రం 6.30 గంటలకు శ్రీ రంగనాధ స్వామి వారికి హనుమంత సేవ పేట ఉత్సవం జరుగినది.భక్తులు విశేషముగా విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొన్నారు. ఉభయకర్తలుగా న్యాపతి పురుషోత్తమ రావు వ్యవహరించినారు అని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు మరియు ధర్మకర్తల మండలి వారు తెలిపారు.

### కోవూరు పరిశ్రమలు పాడి పంటలతో

## అభివృద్ధి చెందాలి

**శ్రీరామనవమి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




**కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీ రామనవమి శుభాకాంక్ష లు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆమె నియోజక వర్గ పరిధిలోని పడుగుపాడు, రాజుపాళెం, జమ్మిపాళెం గ్రామాల లోని రామాలయాలను సందర్శించి రాముల వారి ఆశీస్సులు అందుకున్నారు.**

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం

- బకింగ్‌హామ్ కెనాల్‌పై బ్రిడ్జి ఏర్పాటుకు ప్రయత్నిస్తాం
- ప్రజల మద్దతుతోనే ఈ స్థాయికి వచ్చాం
- కలిసికట్టుగా ముందుకు సాగి.. 2029లో కూడా విజయం సాధిద్దాం
- పెద్దపట్టపుపాలెం శ్రీరామ నవమి వేడుకల్లో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉలవపాడు మండలం చాకిచర్ల పెద్దపట్టపుపాలెంలో శ్రీ సీతారామస్వామి వారి కల్యాణోత్సవంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై

-మిగతా 2లో

# ప్రగతి ఛారిటీస్‌కు వీపీఆర్ విరాళం

## రూ.3 లక్షల చెక్కు అందజేసిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని ప్రగతి ఛారిటీస్ సంస్థకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారు విరాళం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ప్రగతి ఛారిటీస్ సంస్థకు రూ.3 లక్షల విరాళం అందించి ఆదుకున్నారు. ఆదివారం ఛారిటీస్ ప్రతినిధులు పలువురు చిన్నారులతో కలిసి నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసంలో ఈ చెక్కును అందుకున్నారు. అనంతరం చిన్నారులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి గులాబీ పువ్వులు అందించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. 2012 నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏటా ప్రగతి ఛారిటీస్ నిర్వహణకు రూ.3 లక్షలు అందిస్తున్నారు. ప్రగతి ఛారిటీస్ సంస్థ ద్వారా నెల్లూరులో మూగ, చెముడు చిన్నారులకు చదువు అందుతోంది. అలాగే మెంటల్లీ డిజేబుల్డ్ చిన్నారుల బాగోగులు చూసుకుంటున్నట్లు ప్రతినిధులు చెప్పారు. అలాంటి చిన్నారులకు వీపీఆర్ దంపతుల ఔదార్యం మరువలేనిదని వారు తెలిపారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం

*(మొదటి పేజీ తరువాయి)*

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్తులనుద్దేశించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ గ్రామానికి వచ్చామని, గెలిచిన తర్వాత శ్రీరామ నవమి వేడుకలకు మళ్లీ వస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇచ్చిన మాట మేరకు శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పెద్దపట్టపుపాలెం గ్రామస్తులు ఎన్నికల్లో తమకు ఎంతో మద్దతు ఇచ్చారని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తెచ్చారన్నారు. బకింగ్‌హామ్ కెనాల్‌పై బ్రిడ్జి లేకపోవడంతో సముద్రంలో వేటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ నాడు వెల్లడించారని, అలాగే చెరువు పూడిక తీత, కాలువల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారన్నారు. గ్రామస్తుల సమస్యలను తప్పకుండా పరిష్కరించేలా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, నియోజకవర్గంలో ఇంకా ఎవరికైనా ట్రై సైకిళ్లు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. అనేక అభివృద్ధి పనులు చేపడుతూ.. సుపరిపాలన అందిస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు తమ మధ్య ఉండే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకుని కలిసికట్టుగా ముందుకు సాగితే 2029లో కూడా విజయం మనదేనని ఆయన స్పష్టం చేశారు.



ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పెద్దపట్టపుపాలెం గ్రామస్తులు గత ఎన్నికల్లో ఎంపీకి, తనకు దాదాపు వెయ్యి ఓట్ల మెజార్టీ ఇచ్చారని, అందుకు గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుకునేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఇటీవల దాదాపు 150 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వపు దుర్మార్గపు పాలన అంతమై.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రామరాజ్య పాలన ప్రారంభమైందన్నారు. 30 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ కాపులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన (యానాది) విద్యా చైతన్య యాత్రల పోస్టర్‌ను ఆవిష్కరించిన కోవూరు ఎమ్మెల్యే



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీలో యానాదుల కార్పొరేషన్ గురించి ప్రస్తావించినదుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి గిరిజన (యానాది) విద్యాచైతన్య వేదిక నాయకులు పులి చెంచయ్య యాకసిరి వెంకటేశ్వర్లు, యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వీపీఆర్ దంపతులు గిరిజన విద్య చైతన్య యాత్రలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నది యానాదులని, వారిలో విద్య చైతన్యం కోసం గిరిజన (యానాది) విద్యా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీపీఆర్ దంపతులు మాట్లాడుతూ.. తమవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.

## ఉత్సవాలకు విరాళం అందజేత

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**

పట్టణంలోని సుద్దబావివీధి రామాలయంలో నిర్వహించిన ఉత్సవాలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం తన ప్రతినిధుల ద్వారా నిర్వాహకులకు రూ.20 వేలు విరాళం అందజేశారు. స్వామివారి కల్యాణోత్సవం, అన్నప్రసాద వితరణ కోసం ఈ నగదు అందజేశారు. అందులో భాగంగా ఆయన ప్రతినిధులు గడ్డం కొండలరావు, తుమ్మల కిరణ్ నిర్వాహకులకు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ చిం తనబోయిన బయ్యన్న, మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, సయ్యద్ సందానీ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు పరిశ్రమలు పాడి పంటలతో అభివృద్ధి చెందాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని పడుగుపాడు, రాజుపాళెం, జమ్మిపాళెం గ్రామాలలోని రామాలయాలను సందర్శించి రాముల వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గం పాడి పంటలు పరిశ్రమలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా సత్యం, ధర్మానికి కట్టుబడి ఉండాలన్న సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తుందన్నారు. శ్రీరాముడు ఆచరించి చూపిన జీవన ప్రమాణాలు మనకు ప్రతి దశలోనూ స్ఫూర్తినిస్తాయని ఆమె తెలిపారు. సీతారాముల ఆదర్శ జీవితం భారతీయ కుటుంబ ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, డీసీఎన్ శ్రీనివాసులు, ఇరువూరు శ్రీధర్ రెడ్డి, గాదిరాజు అశోక్, కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, కరేటి శీను, గుత్తికొండ వెంకయ్య, పెంచలయ్య, పురుషోత్తం, కరేటి అమరావతి, రాకి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన రైతులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని విడవలూరు మండలానికి చెందిన రైతులు నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసంలో కలసి ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రబీ వరి సాగులో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన 19720 రూపాయల మద్దతు ధరను రైతులకు అందే విధంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా రైతులకు సకాలంలో గోదాములను అందజేయడంతో పాటు లారీలను అందుబాటులో ఉంచే విధంగా అధికారులను ఆదేశించే విషయంలో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని అమ్మిన రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నగదును కేవలం 24 గంటల్లోనే రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని, అందుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చూపిన చొరవను వారు అభినందించారు. ఇలా మండలం లోని రైతులకు అన్ని విధాల అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని మర్చిపోలేమన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులందరూ ఆమెను పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ అడపాల శ్రీధర్‌రెడ్డి, నాయకులు పాశం శ్రీధర్‌రెడ్డి, సత్యంరెడ్డి, పురంధర్‌రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, రఫీ, రవిచంద్ర, మల్లీ, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితులు శ్రీ వరాహచలం సాయి రామాచార్యులు వేదమంత్రాల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# బాలసంస్కార కేంద్ర వార్షికోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సింహపురి వైద్య సేవాసమితి (జయ భారత్ హాస్పిటల్) ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలోని 54 యానాదులు కాలనీలలో నిర్వహిస్తున్న బాలసంస్కార కేంద్రాల్లో వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వెంకటాచలం మండలంలోని యర్రగుంట గిరిజన కాలనీలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల ప్రదర్శనలు నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రాంత సంఘచాలక్, సింహపురి వైద్య సేవాసమితి ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ద్వారా లక్షలాది సేవా ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. జిల్లాలో పేద వర్గాలైన యానాదుల కోసం ప్రత్యేకంగా జయభారత్ హాస్పిటల్‌లో 10 పడకల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నాము. అలాగే విద్యావకాశాల నుంచి వంచితులైన గిరిజన పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశంతో బాలసంస్కార కేంద్రాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాలలో విద్యతో పాటు సంస్కారం, దేశభక్తి, తల్లిదండ్రుల్లో విద్యపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. "ఈ కేంద్రాల సంఖ్యను త్వరలోనే 100కు పెంచాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. వార్షికోత్సవంలో విద్యార్థులు ఆసనాలు, సూర్య నమస్కారాలు, ఎక్కాలు, దేశభక్తి గీతాలతో ఆకట్టుకున్నారు. వారి ప్రతిభను చూసి అతిథులు ప్రశంసలు కురిపించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పొట్లూరు శ్రీనివాసులు, విజయలక్ష్మి, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు నరసయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్బారావు, టీచర్లు చెంబేటి శిరీష, కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# కనులవిందగా సీతారామ కళ్యాణ మహోత్సవం



## శ్రీరామ నామ జపంతో మార్మోగిన దేవస్థాన ప్రాంగణం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీరామ నామ జపంతో దేవస్థాన ప్రాంగణమంతా మార్మోగింది. ప్రతి ఒక్కరు శ్రీరాముడుని ఆదర్శం కావాలని, రాముడిని దేవుడిగానే కాకుండా, ఆదర్శపురుషునిగా ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని అవినీతి, అన్యాయం, అక్రమం, అసమానతలకు తావులేని ఆదర్శ రాజ్యంగా శ్రీరాముడు పాలన సాగించారన్నారు. రామరాజ్యాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతారని తెలియజేశారు. కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్పరిపాలకుడిగా, సత్యవాక్పరిపాలకుడిగా, ఏకపత్నీ వ్రతుడిగా, సోదరులకు, నమ్మిన వారికి ఆప్యాయతను పంచినవాడిగా, ఆదర్శ పాలకుడిగా ఆదర్శంగా నిలిచిన శ్రీరాముడు, ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రమే పాటిస్తూ, ప్రతి అడుగులోనూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన పురుషోత్తముడని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# చిన్నబజారులో శ్రీరామనవమి వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 46వ డివిజన్ చిన్న బజార్ పనతుల వారి వీధిలో శ్రీరామనవమి సందర్భంగా అత్యంత వైభావంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్‌తోపాటు పలువురు వస్త్ర వ్యాపారులు ఘన స్వాగతం పలికారు. స్థానికులు రాంబాబు ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ ప్రజలందరూ ఎంతో సంతోషంగా శ్రీరామనవమి వేడుకలను జరుపుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి గారు స్వామి వారిని ప్రార్థించారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున నిర్వహించిన సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, మాజీ కార్పొరేటర్ వేలూరు సుధారాణి వైసీపీ పెద్దలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలి ఏరియా వైద్యశాలలో పండ్లు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆదివారం నెల్లూరు జిల్లా ప్రముఖ ప్రాధిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆదివారం కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులైన రామకృష్ణ సహకారంతో గంగా ప్రసాద్ అనుచరులైన సిహెచ్ వి.సుబ్బారావు, ఆనంద్, శేఖర్ల ఆధ్వర్యంలో వైద్యశాలలో బాలింతలకు రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావలి ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ పద్మావతి కమిటీ సభ్యులు రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ.. ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ సేవా దృక్పథం కలిగిన వ్యక్తి తను జన్మదిన సందర్భంగా రోగులకు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. పారిశ్రామిక రంగంలో ప్రగతి సాధిస్తూ పేదల పట్ల అంకితభావం కలిగిన వారిని తెలిపారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చాలా రామకృష్ణ మాట్లాడుతూ.. కావలి ఏరియా వైద్యశాల అంటేనే పేదలు ఎక్కువగా ఉండి వైద్యం పొందుతున్న పరిస్థితిని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వ వైద్యశాలలో పారిశ్రామికవేత్త జన్మదినంగా వారి అభిమానులు సిబ్బంది వచ్చి సుమారు 70 మంది పేద రోగులకు పండ్లు పంచి పెట్టడం అభినందనీయమని తెలిపారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో అనేక అవసరతలు ఉన్నాయని సేవా భావం కలిగిన ప్రతి ఒక్కరు వారి సేవలు వైద్యశాలలో వినియోగించాలని పేద ప్రజలకు తోడ్పాటు అందించాలని తెలిపారు.

## పానకం వడపప్పు పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్లో యువత బృందంగా పానకం వడపప్పును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ.. పర్వదిన సందర్భంగా స్వామివారి ఉడతా భక్తిగా పానకం వడపప్పును పంపిణీ చేశామన్నారు పానకం అనేక దినుసులతో మిరియాలు జీలకర్ర బెల్లం తదితర పదార్థాలతో కలిపి చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిగా ఉంటుంది ఇటు భక్తిగా ఉంటుందని ఈ చిన్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు వేసవి సమయంలో పానకం శరీరంలోని ఉష్ణోగ్రతను తగ్గించి చల్లగా ఉంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ బృందం ఉన్నారు.

## వైసీపీ కార్యకర్త పార్థివ దేహానికి నివాళి : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు 5 డివిజన్ సత్యనారాయణపురంలో వైసిపి కార్యకర్త మొలకయ్య మృతి చెందడంతో మొలకయ్య పార్థివ దేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం నివాళులర్పించారు. మొలకయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## కమనీయంగా కోదండ రామస్వామి కళ్యాణం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వింజమూరులోని వైశ్య బజార్ నందు గల శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం భక్తులుకొండా శివనారాయణ సాయి అలేఖ్య ఉభయ దాతలు గాస్వామి వారికి ఉదయాన్నే అభిషేకములు నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా సుగంధ పరిమళ పుష్పమాలచే అలంకరించి వివాహ వేదికపై అధిష్టింపజేశారు. ఆలయ అర్చకులు శాస్త్రవిధిన కళ్యాణ ఘట్టాన్ని జరిపించారు. భక్తులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

## ఘనంగా అచ్చమాంబ పొంగళ్ళు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయం వద్దకు వచ్చిన మహిళలు ఉపవాసాలు ఉండి అమ్మవారికి పొంగళ్ళు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# చారిత్రక ఆలయం.. శ్రీ చెన్నకేశవుని నిలయం

- భక్తుల కోర్కెలు తీర్చే కల్పతరువు
- ఆశ్రిత వత్సలుడైన శ్రీ చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భక్తుల కోర్కెలు తీర్చే కల్పతరువు ఆశ్రిత వత్సలుడు స్వయంభు విష్ణుమూర్తి ప్రతిరూపమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి.

**ఆలయ చరిత్ర :** వింజమూరు గ్రామం ఎర్రబెల్లి పాలెంలో 1816లో ఆలయ నిర్మాణాన్ని చేపట్టి 1826లో గర్భాలయం ప్రహరీ గోపురం నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది ఇందుకోసం గణపం వంశీయులు తమ ఆస్తుల్లో ఐదో వంతు ఆలయానికి కేటాయించినట్లు పెద్దలు చెబుతున్నారు ఆలయాన్ని భగవత్ ఆరాధనస్తుడైన ఒక స్వామి సందర్శించి దర్శనం అనంతరం ఆ స్వామి తీర్థం సేవించక చేతులు శుద్ధి చేసుకున్నారు ఈ విషయాన్ని ఆలయ నిర్మాణ కర్తలు 1821లో విజయవాడ కనకదుర్గమ్మ ఆశ్రమంలోని చక్రపాణి స్వామి దృష్టికి తీసుకెళ్లారు ఇది విష్ణు ఆలయం కనుక కావడం చేత ఆలయానికి సంప్రోక్షణ పుణ్యాహ వచన వంటి కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు ఆ మేరకు 1924లో ఓనమామల్లె జియ్యం సపరివారంతో వింజమూరు వచ్చి దేవస్థానంలో అఖండ దీపం వెలిగించి సంప్రోక్షణ పుణ్యాహవచన కార్యక్రమాలు పూర్తి చేశారు అప్పటి నుంచి 1985 వరకు ఆలయ భూముల ద్వారా వచ్చే కౌలు తోజియం గారి ఆజ్ఞల మేరకు ఆలయంలో పూజలు నిర్వహించేవారు 1986లో ప్రభుత్వం తరఫున కార్యనిర్వహణ అధికారిని నియమించారు 2003లో ఆలయంలో నూతనంగా వినాయక స్వామి గుడిని నిర్మించారు.

**అగ్ని ప్రమాదానికి గురైన రథం :** 1924లో తయారుచేసిన రథం 52 అడుగుల ఎత్తున ఉండేది రథోత్సవం అనంతరం ప్రధానికి చుట్టూ తాటి ఆకులతో కప్పు వేసేవారు ఈ క్రమంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు వేయడంతో రథం అగ్నిప్రమాదంలో కాలిపోయింది. 1974లో నూతన రథాన్ని తయారు చేయించారు. ఇది 24 అడుగుల ఎత్తులో అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంది కాలక్రమీనా రథచక్రాలు సిద్ధమవుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు ఈ విషయాన్ని అప్పటి ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఆయన 50వేలను అందజేశారు. ఆ సొమ్ముతో నూతన చక్రాలను ప్రత్యేకంగా తయారు చేయించి అమర్చారు. అప్పటినుండి గణపం రామానుజన్ రెడ్డి ఆలయ ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం వారి వంశీయులు గణపం వెంకటరమణారెడ్డి కడప సుదర్శన్‌రెడ్డి ధర్మకర్తలుగా ఆలయ అభివృద్ధికి భక్తుల సౌకర్యాలకు ఎలాంటి లోటు లేకుండా కృషి చేస్తున్నారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు :** ఎనిమిదో తేదీ మంగళవారం అంకురార్పణ క్రీస్తు శేషులు ఏల్చూరి పాండురంగమన్నారు. స్వామి కుటుంబీకులు ఉభయ దాతలు 9వ తేదీ బుధవారం ధ్వజారోహణ ఉభయ దాతలు రాతికోట తిరుమలయ్య సుజాత కుటుంబ సభ్యులు పదో తేదీ గురువారం పొన్నమాను సేవ ఉభయ దాతలు కొత్తూరు భక్తులు, 11వ తేదీ శుక్రవారం హనుమంత సేవ పాతూర్ భక్తులు, 12వ తేదీ శనివారం గరుడసేవ నదుమూరు భక్తులు, 13వ తేదీ ఆదివారం కళ్యాణోత్సవం ఎర్రబెల్లి పాలెం భక్తులు, 14వ తేదీ సోమవారం రథోత్సవం మునగాల వెంకట రత్నం శెట్టి జ్ఞాపకార్థం నాలం సురేష్ సుజన కుటుంబ సభ్యులు, 15వ తేదీ మంగళవారం వసంతోత్సవం పారువేట వెలుగోడు తిరుపాల్ నాయుడు కుటుంబ సభ్యులు, 16వ తేదీ బుధవారం ఏకాంత సేవ యాదాల రామ్మోహన్‌రావు మాధురి దంపతులుగా ఉభయకర్తలుగా వ్యవహరించనున్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులు కాగలరని వారు కోరారు.

# బుచ్చిరెడ్డిపాలెం అర్బన్‌లో 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఏరియాలోని కోనేటి మెట్ట వద్దన్నా శిలాఫలకం వద్ద జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఇన్‌చార్జ్ గద్దం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ.. 1951వ సంవత్సరం భారతీయజనసంఘ పేరుతో ఏర్పడి, 1980 సంవత్సరం భారతీయ జనతా పార్టీగా పేరు మార్చుడమైంది అన్నారు. డాక్టర్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఏఆశయం కోసంఅయితే పార్టీని ఏర్పాటు చేసినారో, ఆయొక్క ఆశయాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 370 ఆర్టికల్ ఎత్తివేయడం అయితే ఏమి, అయోధ్యలో రామ మందిరం నిర్మించడం మరిఎన్నో నరేంద్ర మోడీఅమ్ములు చేస్తున్నారన్నారు. మరెన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయి ప్రజలకు అందించడం ఒక్క భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. ఆదివారం బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఏరియాలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు రామిశెట్టి మోహన్ బాబు, బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, మహిళామోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలూరు నాగవేణి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పార్లపల్లి మహేష్ నాయుడు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సోమ లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మావవరం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొప్పోలు మస్తానయ్య, యారాశి రామారావు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు తానా మణికంఠ, రాము, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణోత్సవంలో వెంకయ్య నాయుడు కుటుంబ సభ్యులు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేదికపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆశీర్వదింపజేసి, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వివిధ పుష్పాలతో కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. శ్రీరాముడి జీవితం మనందరికీ ఆదర్శంగా ఉండాలి. ఒకప్పుడు గ్రామాల్లో సాయంత్రం వేళ రామాయణం, భారతం పఠనం జరిగేది. పెద్దలు చదివి, మిగతావారు వినే వాతావరణం ఉండేది. ఇప్పుడు ఆ పద్ధతులు కనుమరుగవుతున్నాయి. ప్రతి గ్రామంలో రామాయణ పారాయణం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కళ్యాణం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని గ్రామస్థులు పుచ్చుకున్నారు. ఉత్సవం మొత్తం భక్తిశ్రద్ధలతో జరగడం విశేషం.

# సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పలు ఆలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి పట్టణ జనతా పేటలోని రామాలయం అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ లో జరిగిన సీతారాముల కళ్యాణం సత్యనారాయణ స్వామి గుడిలో జరిగిన కళ్యాణంలో, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. రాముని గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దగదర్తిలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలి

- బీజేపీ నేత డాక్టర్ మహేంద్ర యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రామప్రసాద్‌రెడ్డిని అమరావతిలోని సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒకే ప్రభుత్వ క్రీడా పాఠశాల రాయలసీమలోని కడప జిల్లాలో ఉందని.. మరొకటి దగదర్తి మండలంలో ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో క్రీడాకారులకు రాకపోకలకు రవాణా సౌకర్యాలు ఉన్నాయని త్వరలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, దగ్గర్లో జాతీయ రహదారి (ఎన్‌హెచ్5) నెల్లూరు -కావలి రైల్వే స్టేషన్లు అన్ని ప్రాంతాల క్రీడా విద్యార్థుల ప్రయాణాలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ పాలసీ 2024-29 భాగంగా ఈ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఒక శిక్షణా వేదికగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మంత్రికి వివరించారు. మంత్రి కూడా ఈ ప్రతిపాదన మీద సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఇష్టంగా చదువుకుంటే..

# అదృష్టం వరిస్తుంది : ఎమ్మెల్యే కావ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో 34వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు పాఠశాల యాజమాన్యం వారికి ఘనంగా స్వాగతం పలికారు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కలలను సహకారం చేసుకునే వయసు ఇప్పుడే అని ఎంత ఇష్టపడి కష్టపడతామో అక్కడ విజయం వరిస్తుందని తెలిపారు. సాధారణ పేద రైతు కుటుంబం నుండి ఎమ్మెల్యేగా కష్టపడి తాను ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. జీవితంలో కష్టపడనిదే ఏమి సాధించలేమని ఆటుపోట్లను, అవమానాలను తట్టుకొని నిలబడ్డప్పుడే విజయం మన వద్దకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డివి రమణయ్య పాఠశాల సిబ్బంది స్థానిక వార్డు నాయకులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వసతులు లేని నెక్లెస్ రోడ్



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నెక్లెస్ రోడ్డు వద్ద అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. నిత్యం సందర్శకులతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ఇక్కడ గణేష్ ఘాట్ వద్ద ఏదైనా కార్యక్రమాలు జరిగితే తప్ప మిగతా సమయంలో ఈ ప్రాంతంపై అధికారులు దృష్టి పెట్టకపోవడం గమనార్హం. ఎంతో సుందరంగా ఆహ్లాదకరంగా ఉండవలసిన ఈ ప్రాంతంలో సరైన పచ్చదనం లేదు. సందర్శకులు, వాహనదారులతో రద్దీ ఉండే ఈ ప్రాంతంలో అధికారులు ఇక్కడ ఉన్న పిచ్చి మొక్కలను సైతం తొలగించడం లేదు. నుడా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రముఖులు, కవుల విగ్రహాల వద్ద పిచ్చి మొక్కలు మొలిచి ఉన్నాయి. నెల్లూరు చెరువు పక్కనే ఎంతో సుందరంగా ఉండే ఈ ప్రాంతంలో సరైన వసతులు ఏర్పాటు చేయలేదు. ఇక్కడ ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్ ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. అదేవిధంగా సాయంత్రం వేళల్లో విద్యుత్ దీపాలు కూడా వెలగకపోవడం విశేషం. కొన్నిచోట్ల మాత్రమే విద్యుత్ లైట్లు వెలుగుతున్నప్పటికీ నెక్లెస్ రోడ్డుపై సాయంత్రం అయిందంటే అందాకారం నెలకొని ఉంటోంది. వివిధ ప్రాంతాల నుంచి ఈరోడ్డు మార్గానే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రాత్రిపూట వాహనాల జోరు కూడా ఎక్కువ. ఇలాంటి చోట్ల అధికారులు విద్యుత్ వెలుగులు వెలిగించక పోవడం విశేషం. అదేవిధంగా నగరపాలక సంస్థ, నుడా అధికారులు ఇక్కడ వసతులపై దృష్టి పెట్టక పోవడం గమనార్హం. నిత్యం సందర్శకులతో ఆహ్లాదకరంగా ఉండే ఈ ప్రాంతంలో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తే ఇంకా ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఇకనైనా అధికారులు ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి గణేష్ ఘాట్ వద్ద పచ్చదనం నింపి సందర్శకులకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# బీజేపీ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, రామ్మూర్తి నగర్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీ ధర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం నాయకులు, కార్యకర్తలు స్వీట్స్ తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిన బీజేపీ కేవ లం రెండు సీట్లతో ప్రారంభమైనప్పటికీ, నేడు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ గా ఎదగడం కార్యకర్తల నిబద్ధతకు నిదర్శనమన్నారు. 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్.. సెల్ఫ్ లాస్ట్' అనే నినాదంతో బీజేపీ పయనిస్తోందని, అంత్యోదయ సిద్ధాంతాన్ని పాటిస్తూ 16రాష్ట్రాల్లో అధికారాన్ని సాధించగలగడంలో కోట్లాది మంది కార్యకర్తల శ్రమ వుందని తెలిపారు. పార్టీ కోసం జీవితాలను అర్పించిన నాయకులను, కార్యకర్తలను స్మరించుకుంటూ అందరికీ ఆవి ర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాన్య కుటుంబాల నుండి వచ్చిన నాయకులే బీజేపీకి బలమవుతారని, వంశపారంపర్యాన్ని ఆధారంగా చేసుకున్న కుటుంబ పార్టీలకు ప్రజలు నెమ్మదిగా గుడ్‌బై చెబుతు న్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని, 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూనే, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కార్యకర్తలు మరింత చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజ నేయ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, ఓబీసీ జోనల్ ఇన్‌చార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎకసిరి ఫణి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరికుమార్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షులు కరణం సుభాషిని, కార్యా లయ కార్యదర్శి కుప్పా ప్రసన్న, వెంకటేశ్వర్లు, రాములు, కోసూరు బాలయ్య గౌడ్, మండల అధ్యక్షులు వెంకటేష్, మదన్, మళ్లీ రవి, తన్నీరు సుబ్బా రావు, మారం కృష్ణ, ఇతర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ 45వ ఆవిర్భావదినోత్సవాన్ని రాష్ట్ర బీజేపీ సెల్స్ కన్వీనర్ పి.సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగర పరిధిలోని 45వ వార్డు శివాజీ సెంటర్, ట్రంకు రోడ్డులో స్థానికంగా వున్నటువంటి బీజేపీ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్ మాట్లాడుతూ.. 1950లో జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతన ప్రారంభమై 1980లో భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని కేవలం రెండు స్థానాలతో మొదలైన భారతీయ జనతా పార్టీ నేడు అతిపెద్ద పార్టీగా అవతరించి భారత దేశ పేరును ప్రపంచ అగ్ర దేశాలతో పోటీపడే విధంగా దేశం లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది అని అన్నారు. దేశం లో రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, కిసాన్ వికాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతులకు అండగా బిజెపి ప్రభుత్వం నిలిచి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెల్స్ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, జిల్లా బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ పేటేటి భాస్కర్, బీజేపీ నాయకులు కెవి సుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు డిఎస్ రంగరాజన్ రమణారెడ్డి ఓజిలి సుధాకర్ భానుప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మూలపేట ఇరుగోళ్ళమ్మ ఆలయం వద్ద పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పండుగ వాతావరణంలో జరిగింది. 150 మంది కార్యకర్తలు సిద్ధాంత పోరాటానికి మేము సైతం సిద్ధం నినాదాలతో నూతన బిజెపి జెండా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథి గా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం మొత్తం మీద 40 సంవత్సరాలుగా బీజేపీ కార్యకర్తలు సిద్ధాంత భూమికగా పనిచేసే నందున ఈరోజు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. చిత్త శుద్ధితో అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుండడంతో మోడీ సర్కార్ మూడవ పర్యాయం అధికారం లోకి వచ్చింది. రాష్ట్రంలో వాడవాడల బిజెపి బలపడేలా కృషి చేస్తున్నామని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కావేటి శిరీష మహిళా అడ్వకేట్ సురేష్ రెడ్డి సమక్షంలో బిజెపి సభ్యత్వం తీసుకొన్నారు పార్టీ అభివృద్ధికి తమ వంతుకృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి రమణయ్య, గంగుల జనార్ధన్ యాదవ్, అల్లూరు నాగేంద్ర సింగ్, చిత్తాతూర్ పద్మావతి. నాగలక్ష్మి. మనో శ్రావ్య. మురుగ నరేష్, ఏవి సుబ్బయ్య, కే.శివకుమార్, వి.సెట్టయ్య, చిలకా ప్రవీణ్, జె.సంధ్య, కళ్ళు సరస్వతి, జే.సంధ్య, విజయలక్ష్మి గండవరం విజయ, ఓజిలిసుధాకర్, మిడతల సుప్రియ తదితరులు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలకు ప్రసాదాలు, పానకం పంపిణీ చేశారు.

## బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం, నిడిగుంటపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు అసనాపురం శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమా నికి ముఖ్యఅతిథులుగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాకుటూరు రవీందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కుంచి శ్రీనివాసులు యాదవ్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశానికి అందించిన అభివృద్ధి కార్యక్రమాలను హాజరైన ప్రముఖులు వివరించారు. ప్రత్యేకంగా, ఈ అవిర్భావ దినోత్సవం శ్రీరామ నవమితో సమకాలీనంగా జరగటం చాలా ఆనందకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు గొత్తల నరేష్, సీనియర్ నాయకులు రాధా రెడ్డి, దయాకర్, భానుప్రకాష్, కిష్టయ్య, గిరి మహేష్, రేంద్ర, ఇతర బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పొగతోట ప్రాంతంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భాజపా పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, వివిధ మోర్చాల అధ్యక్షులు పి.సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.భరత్ కుమార్ యాదవ్ తదితరులు మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డైట్‌లో డిప్యూటేషన్‌పై లెక్చరర్‌లుగా పనిచేయడానికి దరఖాస్తుల ఆహ్వానం

▸ **ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు**



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం, పల్లిపాడులో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) నందు 2025-26 సంవత్సరంకు డిప్యూటేషన్ (ఎఫ్ఎస్‌టీసీ)పై లెక్చరర్స్‌గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఆదివారం విడుదలచేసినఒక ప్రకటనలో తెలియజేశారు. డైట్‌లో 27 (సాధారణ అధ్యాపకులు 22, ఉర్దూ 5) ఉపన్యాసకుల పోస్టులకు గాను ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పనిచేయుచున్న 58 సంవత్సరాల లోపల వయస్సు, 5సంవత్సరాల అనుభవం, సంబంధిత సబ్జెక్టులలో 55శాతం మార్కులు కలిగిన, ఆసక్తి గల మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ లుఈనెల 10వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు ఈనెల 16, 17వ తేదీలలోవ్రాత పరీక్ష ఉంటుందని, 19వ తేదీ జిల్లా కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

# పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ కార్డుల అందజేత

**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు 2024-26 సంవత్సరానికి సంబంధించి టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులను సీతారామపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు చేతులమీదుగా ఆదివారం కార్యకర్తలకు అందించారు. తొలికార్డును తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న మాజీ మండల ఉపాధ్యక్షులు సోమన పోయిన రాజశేఖర్ కు అందించారు. ఈ సందర్భంగా కప్ప ప్రభాకర్ రాజు మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి త్వరలోనే ఆయా సభ్యత్వ కార్డను క్లస్టర్ ఇన్చార్జిలు అందిస్తారని తెలిపారు. పంచాయతీ సర్పంచ్ లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, వివిధ విభాగాల తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పండుగ వాతావరణంలో ఈ కార్డను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, ఎడమ ప్రవీణ్, మాజీ మండల జడ్పిటిసి కలివెల జ్యోతి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జాషువా, సీతారాంపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవర వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి శేఖర్, యువత నాయకులు రఘువరన్, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ : మండల కన్వీనర్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వం నమోదు కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు లక్ష కు చేరుకుంది. ఆన్లైన్ ద్వారా సభ్యత్వం చేసుకున్న వారికి టీడీపీ జాతీయ కార్యాలయం నుండి, నియోజకవర్గ ప్రధాన పార్టీ కార్యాలయానికి చేరుకున్న సభ్యత్వం కార్డులను మండలాల వారిగా పంపిణీ చేయాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం సిబ్బంది, అంకబాబు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్‌ల ఆధ్వర్యంలో వింజమూరులోని తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయం నందు ఆదివారం క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లకు బూతుల వారీగా పంపిణీ చేశారు. మండలానికి సంబంధించి సుమారు 9వేల 30 కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ బూత్ ఇంచార్జ్ లు సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి కార్డులను అందజేయాలని తెలిపారు. ఈ కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చే సమయంలో వీటిని ధరించి రావాలన్నారు. సభ్యత్వం కార్డుల ద్వారా పార్టీ ప్రతి కార్యకర్తకు లబ్ధి చేకూరే విధంగా ఇన్సూరెన్స్ చేయడం జరిగిందని ఇది వారి కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని తెలిపారు. నిర్లక్ష్యం వహించకుండా కార్డులను పంపిణీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, దాట్ల కృష్ణారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, నీలం పెరుమాళ్ళ ఏగినేని శ్రీనివాసులు నాయుడు, గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, అనుచూరి శ్రీనివాసులు, దంతులూరి కృష్ణయ్య నాయుడు, నూతలపాటి జయలక్ష్మి, ఓంకారం, వేణుగోపాల్, పల్లా మధు, నరేంద్ర, దుద్దుగుంట శ్రీనివాసులు, మల్లికార్జున, పల్లాపు అంకయ్య, పెద్దబ్బయ్య, రవి, జయన్న, గంగపట్ల హజరత్, భూదాల ప్రేమదాస్, మాధవ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 45వ ఆవిర్భావ దినోత్సవం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం ఉదయం జెండాను ఆవిష్కరించి, ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా జలదంకి మండల బీజేపీ అధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా ఆవిర్భావ దినోత్సవంను శ్రీరామనవమి రోజు ఉత్సాహంగా జరుపు కోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రయాణం ఈరోజు మూడోసారి వరుసగా భారతీయ జనతా పార్టీ అధికారాన్ని చేజిక్కించుకొని భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని దీని వెనుక ఎంతో మంది కార్యకర్తల కృషి ఉందని గుర్తు చేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర డ్రైనేజీ సెల్ కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు బందారు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశ అభివృద్ధి, సమగ్రత, సమైక్యత, సుహృద్భావ వాతావరణ కోసం భాజపా ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. పాతతరం కార్యకర్తల కృషి ఎనలేదని వారి త్యాగాలు వలనే ఈరోజు పార్టీ అధికారంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామల రామకృష్ణారెడ్డి, చిత్ర రాధాకృష్ణారెడ్డి, భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్దే శ్రీనాథ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు వంటేరు తిరుపతి రెడ్డి, వంగవరపు మధుసూదన్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడు ఆతిన చైతన్య యాదవ్, మండల బిజెపి ఉపాధ్యక్షులు మాతిన వెంకట రావు, పెద్దిరెడ్డి సాయికృష్ణ, కార్యదర్శి కమతం బాలకోటయ్య యాదవ్, మండల యువ మోర్చా ఉపాధ్యక్షుడు కుట్టుబోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు నేలపాటి మునలయ్య, గణాది మహేష్, కానుక్ళ మదన్ గోపాల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడాకారులను అభినందించిన ఆనం విజయకుమార్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని బుజబుజ నెల్లూరు నందు సమీపాన పవన్ కాలనీలో 24 ఛాంపియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ మెగా లీగ్-2025 క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 29 డివిజన్ కార్పొరేటర్ సత్తార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఖాదర్ బాష, 24 ఛాంపియన్స్ ఆర్గనైజర్స్ జాకీర్ హుస్సేన్, జుబేర్, షేక్ ఖదీర్, వాజిద్, ఫరూక్, రబ్బాని, మల్లీ, ఆరిఫ్, సమీర్, రఫీ, శ్రీను 24 చాంపియన్స్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఉత్సవాలకు విరాళం అందజేత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సుద్దబావివీధి రామాలయంలో నిర్వహించిన ఉత్సవాలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం తన ప్రతినిధుల ద్వారా నిర్వాహకులకు రూ. 20వేలు విరాళం అందజేశారు. స్వామి వారి కళ్యాణోత్సవం, అన్నప్రసాద వితరణ కోసం ఈ నగదు అందజేశారు. అందులో భాగంగా ఆయన ప్రతినిధులు గడ్డం కొండలరావు, తుమ్మల కిరణ్ నిర్వాహకులకు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ చింతలబోయిన బయ్యన్న, మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, సయ్యద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. సీతారాముల కల్యాణోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సుద్దబావివీధిలో వెలసి ఉన్న రామాలయంలో ఆదివారం శ్రీరావ నవమి పర్వదినం సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేక వేదికపై ప్రతిష్ఠించి అలంకరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణతంతును శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. అలాగే స్థానిక ఆంజనేయస్వామి ఆలయం, మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా కల్యాణోత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వాడకం లేకున్న బారీగా కరెంటు బిల్లు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో నివాసం ఉంటున్న కొండూరు శ్రీహరి ఒక సాధారణ రైతు తన ఇంటిలో రెండు నెలలుగా ఎవరు లేకపోయినా కరెంట్ బిల్లు మాత్రం ఎక్కువగా వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండూరు శ్రీహరి మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా ఇల్లు ఖాళీగా ఉన్నప్పటికీ ఫిబ్రవరి నెలలో 410 రూపాయలు, మార్చి నెలలో 678 రూపాయలు కరెంటు బిల్లు వచ్చిందని అన్నారు. విద్యుత్ వినియోగం లేకుండా ఇంత బిల్లులు ఎలా వచ్చింది అన్నారు. సదా సీదా ప్రజలు పరిస్థితి ఏంటి అని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ మీటర్లు పరిశీలించి అధిక బిల్లులు రాకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారిని వివరణ కోరగా విద్యుత్ మీటను పరిశీలించి వివరాలు తెలుపుతామని అన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మిపురం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితులు శ్రీ వరాహచలం సాయి రామా చార్యులు వేద వేదమంత్రాల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్

## సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం చిత్రపటాలకు పాలాభిషేకం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఎన్నికల హామీల్లో సూపర్ సిక్స్ హామీలో భాగంగా చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు అందజేస్తామన్న హామీలను నెరవేర్చినందుకు ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం కావలి యడవల్లి గ్రామంలోని చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా గ్రామం నందు సుమారు 200 కుటుంబాలకు పైగా లబ్ధి చేకూరినది తెలిపారు. ఈ మేరకు చేనేత కుటుంబాల సభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం, నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మాలాద్రి నాయుడు గ్రామ సర్పంచ్ ముప్పురి ధనమ్మ వార్డ్ మెంబర్ మోహన్ రావు నీటి సంఘం ఉపాధ్యక్షులు పట్టెం శ్రీనివాసులు గ్రామంలోని చేనేత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన వెంకటరమణయ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం మాతినివారిపాలెం గ్రామంకు చెందిన ఇస్సారపు పుల్లయ్య తండ్రి యొక్క ట్రాక్టర్ ఏపీ 26 బిఆర్ 0568 అను నెంబరు గల ట్రాక్టర్లు మాతినివారిపాలెం గ్రామానికి చెందిన గుడిపల్లి వెంకటరమణయ్య సందు శ్రీనివాసులు, అనపల్లి వేణు, కోరా వెంకటేశ్వర్లు, అను వారితో కలిసి ఇస్తారపు పుల్లయ్య వారి బంధువులు విడవలూరు మండలం రామతీర్థంలో ఉన్నందున అక్కడికి వెళ్లి ఎండు గడ్డిని ట్రాక్టర్ లోడ్ చేసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ఉదయం 11:45 నిమిషాల సమయంలో ట్రాక్టర్ నడుపుతున్న ఇసా రపు పుల్లయ్య అతివేగంగా అజాగ్రత్తగా ముందు పోతున్న వాహనాన్ని క్రాస్ చేయబోయి సడన్ బ్రేక్ వేసినందువలన ఇంజన్ పక్కన గల మర్దగర్ రేకుపై కూర్చుని ఉన్న గుడిపల్లి వెంకట రమణయ్య జారి కిందపడి ప్రమాదంలో ట్రాక్టర్ టైరు గుడిపల్లి వెంకటరమణయ్య ఛాతిపై ఎక్కి నందు వలన బలమైన గాయాలు తగలడం వలన అక్కడికక్కడే చనిపోయినట్లు చనిపోయి న గుడిపల్లి వెంకట రామయ్య రమణయ్య కుమారుడైన బ్రహ్మయ్య కావలి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ ఎం.బాజీబాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని సత్రంసెంటర్ ఏరియాలో ఉన్న శ్రీ కోదండరామాలయం (సుందరమ్మదేవాలయం)లో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 3రోజులుగా స్వామి, అమ్మవార్లకు, శ్రీ అంజనేయస్వామి, శ్రీ లక్ష్మణ స్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీస్వామివారికి హనుమంత, గరుడ, గజ వాహనాలతో గ్రామోత్సవాలు నిర్వహించారు. ఆదివారం ఆలయంలో అర్చకులు జాగర్లపూడి సుబ్రహ్మణ్యశర్మ, జాగర్లపూడి పవన్ కుమార్‌శర్మల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయతరహాలో నిర్వహించారు. ఉభయకర్తలుగా గుండాల పరమేశ్వరరెడ్డి దంపతులు వ్యవహరించారు. వేదమంత్రాలతో స్వామి, అమ్మవార్ల కళ్చాణోత్సవాన్ని నిర్వహించగా వందలాదిగా భక్తులు పాల్గొని తిలకించారు. స్వామి, అమ్మవార్లను వారంతా సందర్శించుకొన్నారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని, పరిసరాలను విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రతిరోజు ఉభయకర్తల ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వివిద వాహనాలపై గ్రామోత్సవాలను నిర్వహించారు. భక్తులు స్వామి, అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు.



## పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అనంతసాగరం మండల వైసీపీ పార్టీ కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి కోడి నాగశేషును కోరారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా వరిగుంటపాడులోని వెంకటసుబ్బారెడ్డి నివాసానికి మండల వైసీపీ పార్టీ క్రిస్టియన్ అధ్యక్షుడు కోడి నాగశేషు వెళ్లారు. రాపూరు అతనిని శాలువాతో సత్కరించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపి మరింతగా దృష్టి సారించాలని కోరారు. పార్టీ సహకారం తప్పక ఉంటుందని నాగ శేషుకు ఆయన తెలిపారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచి, బాణ సంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం మూడుసార్లు నరేంద్రమోదీని ప్రధానిగా దేశ ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ప్రపంచలో అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీయేనన్నారు. అలాగే మోటపోతుల చెన్నయ్య ఆధ్వంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూలె బాలకృష్ణారెడ్డి, గడ్డం ప్రసాద్, నారాయణరెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఆవుల రోశయ్య, చల్లా సుబ్రరత్నం, షాజహాన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోట దగ్ధం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం మోట చింతలపాలెం సమీపంలో 20 ఎకరాల మామిడి తోట దగ్ధం అయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఎండిపోయిన గడ్డిని అంటుకోవడంవలన, కొన్ని మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యి, సుమారుగా ఏడు లక్షల నష్టం వాటిల్లిందని మామిడి తోట యజమాని దొర్సానమ్మ తెలియజేశారు. ఈ మామిడి తోటను లీజుకు తీసుకొని సాగు చేస్తున్నామని, సుమారుగా 10 లక్షల మేర పెట్టుబడి పెట్టి ఉన్నామని పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో తీవ్ర నష్టం సంభవించిందని ఆమె లబోదిబో అంటున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేయడంతో కొంతమేర నష్టాన్ని అదుపు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వమే ఏదైనా సహాయం చేసి మమ్మల్ని ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## నవమి వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ కుక్కలగుంట సెంటర్ కృష్ణ మందిరంలో శ్రీరామనవమి వేడుకలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ఆలయంలో స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు చంద్రశేఖర్ రెడ్డి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీరామనవమి వేడుకలను ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా జరుపుకోవాలని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణా రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు వెంకట శేషయ్య ఆచారి, జెమిని శ్రీనివాసులు, శివపురం సురేష్, గోపి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామన వేడుకలో మాజీ ఎంపీపీ మాధవీలత



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారామపురం రాజుగారి కాలనీలో జరిగిన సీతారాముల కళ్యాణ ఉత్సవ వేడుకలలో మాజీ ఎంపీపీ పాలగిరి మాధవీలత పాల్గొని సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలగిరి శివకుమార్ రాజు జ్ఞాపకార్థంగా ఆయన తండ్రి పాలగిరి శ్రీనివాసరాజు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మాజీ ఎంపీపీ పాలగిరి మాధవిలత చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకుడు పాలగిరి శ్రీనివాసరాజు, శ్రీహరి రాజు, సునీల్ కుమార్ రాజు, రాజు యువత పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో ఆదివారం ప్రజలు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో రామాలయాల వద్ద ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జామున లేచి తల స్నానాలు చేసి నివాసాల్లోనే పూజలు నిర్వహించిన అనంతరం గ్రామాల్లో రామాలయాలకు వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. నివాసాలకు మామిడి తోరణాలు కట్టి ప్రత్యేక అలంకరణగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో పండరి భజనలు చేస్తూ రామాయణాన్ని తిలకించారు. మర్రిపాడు సెంటర్లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది.

# సోమేశ్వరా.. ఇదేం కర్మయా.?

- నిర్వహణ నామ మాత్రమే?
- దాతల దాతృత్వమే దిక్కు
- ఆలయ ఆదాయం ఏమౌతుంది?
- సర్వత్ర భక్తుల ఆగ్రహం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** 11వ శతాబ్ది కాలంలో చోళుల పాలనలో నిర్మితమైంది ఈ ఆలయం. దేవరాయల ఆదరణను సైతం పొంది ప్రాచీన చరిత్ర కలిగి ఉంది. వందల ఎకరాలు మాన్యాలు కలిగి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే ప్రసిద్ధి శైవ క్షేత్రంగా విరాజిల్లుతోంది. అయితే నేడు ధూప దీప నైవేద్యాలకు, దేవాలయ పండుగల నిర్వహణ విషయంలో దాతల దాతృత్వం పైనే ఆధార పడాల్సిన దుస్థితికి వచ్చిందన్న విమర్శలు భక్తుల్లో సర్వత్ర వ్యక్తం అవుతున్న వైనం.

సోమశిల ప్రాజెక్టు నడిబొడ్డున మహాశివుని తలపై జల నిధితో దర్శనమిస్తూ వెలసివున్న సోమేశ్వర ఆలయం కడుగడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందా అన్న రీతిగా ఉంటుంది. ఆలయానికి సంబంధించి అనంతసాగరం మండలంలోని సోమశిల, ఖమ్మంపాడు, కమ్మవారి పల్లి, అనంతసాగరం, బెడుసుపల్లి, శ్రీనివాసపురం గ్రామాలలోపాటు కలువాయి మండలంలోని పలు గ్రామాల్లో ఆలయ భూములు వందల ఎకరాలు ఉన్నాయి. అలాగే భక్తులు సమర్పించే కానుకలు, ఆలయ హుండీ కలిగి ఎండోమెంట్ శాఖ నిర్వహణలో సోమేశ్వర దేవస్థానం మనుగడ సాగిస్తోంది. అయితే ఆలయ నిర్వహణ నిరాదరణకు గురి అవుతోందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. దీనికి కారణం లేకపోలేదు. ఆలయంలో ప్రతి ఏటా శివరాత్రి మహా పర్వదినంతోపాటు, వినాయక చవితి, ఇతర పండుగలు, జాతరల సమయంలో ఏర్పాట్లు, నిర్వహణ పలు అనుమానాలకు తావిస్తోంది. మహాశివరాత్రి నాడు లైటింగ్, పెయింటింగ్, అన్నదానం భక్తులే దాతల రూపంలో సహకారం అందిస్తూ ఉండటం ఆపై ఆలయ నిర్వహణ భక్తులకు ప్రసాదాల పంపిణీ, ధూప దీప నైవేద్యాలకు కావలసిన నూనె సైతం స్థానికంగా కొనుగోలు చేస్తూ వేల రూపాయలు అప్పుగా చూపిస్తున్న వైనంపై సర్వత్ర విమర్శలు ఉన్నాయి. మాన్యాల రూపేనా, హుండీ తరపున ఆలయానికి వస్తున్న ఆదాయం ఏమవుతుంది అన్న అనుమానాలు భక్తుల్లో వ్యక్తం అవుతుంది. సోమశిల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ క్రింద పలుచోట్ల ఆదాయ వనరులు ఉన్న దేవాదాయ శాఖ కేవలం నామమాత్రపు అద్దెలు వసూలు చేస్తూ ఆలయ ఆదాయానికి ఎందుకు గండి పడేలా చేస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. సోమేశ్వర ఆలయానికి పటిష్టమైన పెయింటింగ్ పనులు కనీసం ఐదేళ్లకు ఒకసారి వేస్తున్న పాపాన పోలేదు అన్న ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఆలయంలో పారిశుద్ధ్య పనులకు శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది నియామకం చేపట్టలేని దుస్థితిలో దేవాదాయ శాఖ, పాలకమండలి ఎందుకు ఉంటుంది అన్న అభిప్రాయం ఉంది. ఇదిలా ఉంటే ఆలయ ప్రతిష్టను పెంపొందించేందుకు, ప్రాజెక్టును పర్యాటక రంగంగా తీర్చిదిదెందుకు పరిసర ప్రాంతాల్లో సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన భవన సముదాయాలు పట్టుమని పది రోజులు కూడా ఉపయోగంలోకి రాకుండానే శిథిలాస్థితికి చేరుకోవడం దేవాలయ ప్రాశస్త్యాన్ని దిగజార్చేలా చేసింది అన్న అభిప్రాయం వినవస్తోంది. సోమేశ్వర ఆలయానికి ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న సంపన్నుడైన మహాశివుని నిరాదరణకు ఎందుకు గురిచేస్తున్నారు అని భక్తులు సర్వత్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పునర్నిర్మాణంలోనూ నిరాశక్తి

2000, 2021లలో జలాశయానికి ఉప్పెనలా వచ్చిన వరద దిగువకు నీటి పంపిణీ చేపట్టిన నేపథ్యంలో ఆలయం నీట మునిగి ధ్వంసం అయింది. ఆలయ నిర్మాణ కాలం నాటి ప్రహరీ గోడలు, ప్రధాన గోపుర ముఖద్వారం, శని దేవుని మండపం, అమ్మవారి ఆలయం దెబ్బతింది. మరలా ఆలయానికి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు ఆత్మకూరు ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 8.4కోట్ల రూపాయలతో పనులకు అట్టహాస ప్రారంభోత్సవం చేశారు. అయితే ఆ పనుల నిర్వహణలో కొంతకాలం జాప్యం కాగా, ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులు నత్తనడకనే సాగుతున్నాయి. ఇలా ఆలయానికి సంబంధించి ప్రతి విషయంలోనూ దేవాదాయ శాఖ, పాలకమండలి నిర్లక్ష్యం నిరాశక్తి కనపరుస్తున్నారన్న అభిప్రాయం పొడచూపుతున్నాయి.

## ఆలయంలో చోరీల పరంపర

వివిధ రకాల నిర్వహణ నిర్లక్ష్యానికి తోడు ఆలయానికి రక్షణ లేకుండా పోవడం గుడిలో చోరీలు జరుగుతూ ఉండటం విశేషం. గతంలో ఆలయంలో పలు విగ్రహాలు చోరీకి గురయ్యాయి. ఇటీవల కాలంలోను గర్భగుడి వెనుక భాగాన ఆలయ నిర్మాణ కాలం నాటి శిల్పాల ప్రతిమలను ముష్కరులు పెకిలించిన దృశ్యం దర్శనమిస్తోంది. ఇలా ఎంతో ప్రాచీన చారిత్రక నేపథ్యం కలిగిన స్వయంభుగా వెలసిన సోమశిల సోమేశ్వరాలయ దీన పరిస్థితిని గమనిస్తున్న భక్తకోటి మహా పరమేశ్వర సోమేశ్వర ఇదేమి ఖర్మరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా కష్టాలు తీర్చవయ్యా ముక్కంటి అని తలంచే భక్త జనులకు మహాశివునికే ఇలాంటి తిప్పలు ఏమిటని వాపోతున్నారు. ఇకనైనా దేవాదాయ శాఖ, పాలక మండలి ఆలయ నిర్వహణ, అభివృద్ధి, పునర్నిర్మాణం కార్యాచరణలో శ్రద్ధ వహించాలని సర్వత్రా కోరుతున్నారు.

# కనుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం ఉదయం నెల్లూరు శ్రీ శబరి శ్రీరామ క్షేత్రమునకు శ్రీ సీతారాముల దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయం వారు సకల ఏర్పాట్లు చేసి వారికి తీర్థ ప్రసాదములు అందచేశారు. శ్రీరామ నవమి సందర్భంగా స్వామి అమ్మవార్ల కళ్యాణంకు పట్టు వస్త్రములు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సుజిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామి వారిని ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి శ్రీరామ స్తూపం ప్రాంగణం లోని కళ్యాణ వేదిక నందు స్వామి అమ్మవార్ల కళ్యాణంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం ప్రాంగణంలో భక్తులకు మంచినీరు, మజ్జిగ, పానకం, ప్రసాదం ఏర్పాట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.





# సింహపురి ప్రీమియర్ లీగ్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సింహపురి ప్రీమియర్ లీగ్ పోటీలను మదీనా వాచ్ కంపెనీ అధినేత ఎస్.కె ఇంతియాజ్ ఆదివారం ప్రారంభించారు. హెూరా హెూరీగా జరిగిన ఈ క్రికెట్ పోటీల్లో రాయల్ ఛాలెంజర్స్ గూడూరు 19.2 ఓవర్లలో 10 వికెట్లకు 139 ఆత్మకూర్ రేంజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 112 ఫలితం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ మ్యాచ్ గెలిచింది. అనంతరం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును మదీనా వాచ్ గ్రూప్స్ అధినేత హాజీ ఇంతియాజ్ అందజేశారు.

# మంత్రిని కలిసిన మత్స్యకార నాయకుడు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి పార్ధసారధిని ఆదివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి మండల మత్స్యకార నాయకులు ఆవులు వాసు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని మత్స్యకారులతో పాటు విడవలూరు మండలంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసి ఎందుకు అవకాశం కల్పించినటువంటి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపుల జోరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలోని గ్రామాల్లో పరిశీలిస్తుంటే మద్యం బెల్ట్ షాపుల జోరు హుషారుగా కన్పిస్తున్నాయి. నాలుగైదు రోజులుగా మేజర్‌న్యూస్ గ్రామాల్లో పరిశీలిస్తుంటే జనాలనుండి తమ గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, తమ గ్రామంలో ఐదుమంది అని ఒక గ్రామం వారంటే తమ గ్రామంలో నలుగురు, తమ గ్రామంలో ఇద్దరు అమ్ముతున్నారని చెబుతున్నారు. మండలంలోని చెర్లోయడవల్లిలో మాత్రం తద్భిన్నంగా చెప్పారు. ఆగ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే 10వేల రూపాయల జరిమానా విధించేలా ఆంక్షలు విధించుకొని కట్టుబాటు చేశారు. మండలంలో ఈ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. గ్రామాలకు మద్యంను దుకాణా దారులే సరఫరాచేస్తుంటారని చెబుతున్నారు. మహిమలూరులో మద్యం దుకాణం ఉన్నందున సమీప రామస్వామిపల్లిలో మాత్రం బెల్ట్‌షాపులు లేవని చెబుతున్నారు. మద్యం దుకాణాలను ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని



మహిమలూరులో ఏర్పాటు చేయగా అక్కడికెళ్ళి మద్యపానప్రియులు మద్యం తెచ్చుకోవడం కొంత తగ్గుతుందని అందరూ భావించగా గ్రామాలకే మద్యం సరఫరా అవుతుండడంతో మద్యం సేవించేవారి సంఖ్య కూడా పెచ్చుపెరిగిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొన్నిచోట్ల దేవుడిపాట అంటూ మద్యం విక్రయించేవారు కొంత నగదును చెల్లించి మద్యం విక్రయించేలా ఏర్పాట్లు జరగ్గా మరికొన్నిచోట్ల పంచాయతీవారికి నగదు చెల్లించే ఏర్పాటు జరిగిందని చెబుతున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు లేనేలేవని ప్రభుత్వం చెబుతుండగా గ్రామాల్లో ప్రజలు మాత్రం విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి కట్టడి చర్యలు లేకుండా మౌనంగా చూస్తున్నారని, ఎవరైనా స్క్వాడ్ సిబ్బంది దాడులు నిర్వహించినపుడు మాత్రమే సంబంధిత వ్యక్తులను తీసుకెళుతుంటారని, వారు బెయిల్‌పై వచ్చి మళ్ళీ మద్యం విక్రయాలు సాగిస్తుంటారని కొందరు చెబుతుతున్నారు. ఏదేమైనా ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో మాత్రం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలనుండి తెలుస్తోంది. ఈపరిస్థితి మహిళలకు కూడా ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరి అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# అనాదిగా మొక్కలు నాటడం ఆర్భాటపు ప్రకటనలకే పరిమితం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాలతరబడి ఆత్మకూరు ప్రాంతంలో గమనిస్తుంటే మొక్కలు నాటడం ప్రచారార్భాటంగా, ప్రహసనంగా, మొక్కుబడిగా, ఫోటోలకు ఫోజులకే పరిమితంగా కన్పిస్తోంది. ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, నీరు-చెట్లు, పచ్చదనంపారిశుధ్యం, స్వచ్ఛతహీసేవ తదితర కార్యక్రమాలు ప్రకటించిన వెంటనే అధికారులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛందసంఘాల ప్రతినిధులు ఏదో ఒకచోట నాలుగు మొక్కలునాటడం, ఫోటోలకు ఫోజులివ్వడం, ఆర్భాటపు ప్రసంగాలుచేయడం తదితర తంతుగా సాగుతోంది. ఇక అటవీ, సామాజికఅటవీశాఖల పరిస్థితి చూస్తుంటే అవసరమైనవారికి నాలుగు మొక్కలు ఇవ్వడం తప్ప శాఖాపరంగా మొక్కలు నాటుతున్న దాఖలాలే కానరావడం లేదు. మొక్కలు విరివిగా నాటిపెంచాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కలు అధికంగా నాటితేనే పర్యావరణం పరిరక్షించబడుతుందని, వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని, ఓజోన్‌పొర దెబ్బతినకుండా ఉంటుందని గంభీరోపన్యాసాలు ఇస్తుంటారు. నాలుగు మొక్కలు మొక్కుబడిగా నాటుతుంటారు. వాటి ఆలనాపాలనా కూడా చూసే పరిస్థితి కానరాదు. ఒక్కో కార్యక్రమం ప్రకటించిన సమయంలో వేలాది మొక్కలు నాటాలన్నది లక్ష్యంగా చెబుతుంటారు. కార్యాలయాలు, విద్యాసంస్థలు, రోడ్ల వెంబడి, అవకాశం ఉన్నయోట్లంతా విరివిగా మొక్కలు నాటాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకాయ నాయకులు పిలుపునిస్తుంటారు. కానీ ఆ పిలుపునందుకొని ఎవరూ మొక్కలు నాటిని పరిస్థితే కానరావడం లేదు. చెట్లు పెంచేందుకు ప్రత్యేంగా అనాదిగా సామాజికఅటవీ విభాగం ఉంది. గతంలో వనసంరక్షణసమితులు ఏర్పాటు చేసి అటవీప్రాంతాల్లో మొక్కలను నాటుతుండేవారు. క్రమీణా ఆ వీఎస్ఎస్‌లు కూడా కనుమరుగయ్యాయి. అక్కడక్కడా చెట్లను నరికివేయడం మాత్రం కన్పిస్తుంటుంది. ఎంతకాలంనుండో పెరిగిన మొక్కలను సునాయాసంగా నరికివేస్తుంటారు. మొక్కలను నాటి ఆ నరికిన చెట్ల స్థాయికి తెచ్చే ప్రయత్నాలు మాత్రం కానరావడం లేదు. మొక్కలు నాటే కార్యక్రమం అంటే తూతూమంత్రంగా సాగుతుందేతప్ప చిత్తశుద్ధిగా చెబుతున్న లక్ష్యాల మేరకు మొక్కలు నాటేపరిస్థితి కానరావడం లేదు. మరి ఏదేని మార్పు లభిస్తుందేమో చూడాల్సి ఉంది.

# వీవర్స్‌కాలనీలో సమస్యల హెూరు.. పట్టించుకోరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పట్టణంనుండి నెల్లూరుపాళెం మార్గంలో ఉన్న వీవర్స్‌కాలనీ అనాదిగా సమస్యలతో సతమతమవుతున్నా పాలకులెవ్వరూ పట్టించుకోవడం లేదని వారంతా వాపోతున్నారు. ఈ కాలనీలో ఆక్రమణదారులు, రోడ్డువెంబడి వ్యాపారులు మాత్రం అధునాతన భవంతులు నిర్మించుకోగా చేనేత కార్మికులు మాత్రం గతంలో ప్రభుత్వం ఇచ్చిన చిన్నపాటి ఇళ్ళలో ఉంటుండగా ఆ ఇళ్ళు శిధిలావస్థకు చేరుకున్నాయని, మరమ్మత్తులు చేయించాలని వారు దశాబ్దాలతరబడి మొరపెట్టుకుంటున్నా పట్టించుకుంటున్న నాధుడే లేరు. పాతికేళ్ళ క్రితం అక్కడ చేనేత కార్మికులకు ప్రభుత్వం చిన్నపాటి గృహాలను మంజూరుచేయగా వారు నిర్మించుకున్నారు. ఆ చిన్న ఇళ్ళలో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న పరిస్థితిని గమనించిన అప్పటి ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా ఉంటూ ఆ సంస్థ ద్వారా చేనేతకార్మికులు మగ్గాల ఏర్పాటుకు ఆర్థికసాయమందించారు. ఈకాలనీలో రోడ్లు మట్టిరోడ్లకే పరిమితం కాగా డ్రేనేజి కాలువలు లేవు. అసలే లోతట్టు తేలికనేలలో ఈ కాలనీ ఏర్పాటైనందున చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు బురదమయమై కాలుపెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంటుంది. ఇళ్ళలోకి కూడా నీరు చేరుతుంది. సైడుకాలువలు లేనందున ఆనీరు పొంగి రోడ్లపైనే పారుతుంటాయి. 50కుటుంబాల వారు ఉన్న ఈ కాలనీలో కనీస మౌళికవసతులు లేక కొందరు తిరిగి ఇతరప్రాంతాలకు నివాసాలు మార్చుకున్నారు. తమ కాలనీనుండి రోడ్డువెంబడి ఒక కిలోమీటరుదూరంలోని ఆత్మకూరు పట్టణానికి విద్యాభ్యాసం కోసం తమ పిల్లలు వెళ్ళడం అత్యంత ఇబ్బందిగా ఉంటుందని, ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని 15సంవత్సరాలుగా వారు కోరుతూనే ఉన్నా ఫలితం లేకపోయింది. గతంలో ఒక ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేయగా వారికి సౌకర్యంగా ఉండగా నూతన విద్యావిధానం అంటూ ఆ పాఠశాలను



తీసివేశారు. గతంలో ఈ కాలనీ ఒక విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటుండేది. కాలనీవాసుల ఓట్లు మాత్రం ఆత్మకూరు గ్రామ పంచాయతీలో ఉండేవి. కాలనీ మాత్రం నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండేది. దాంతో వారి సమస్యలు నెల్లూరుపాళెంవారు పరిష్కరించాలంటే ఓట్లువేసి ఆత్మకూరు పాలకులను ఎన్నుకున్నందున వారే పరిష్కరించాలని నెల్లూరుపాళెం పంచాయతీవారు అంటుండేవారు. అదేమాట ఆత్మకూరు పంచాయతీవారు కూడా చెబుతుండేవారు. 2012లో ఆత్మకూరు మున్సిపాలిటీగా ఏర్పడగా నెల్లూరుపాళెం పంచాయతీ కూడా ఈ మున్సిపల్ పరిధిలో చేరడంతో వీవర్స్‌కాలనీ కూడా మున్సిపాలిటీలో చేరింది. కానీ వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతమేరకు పరిష్కారమైంది. రోడ్లు, డ్రైనేజి, పాఠశాల, కాలనీగృహాలకు మరమ్మత్తులు, చేనేతకు సంబందించి మరమగ్గాలను సమకూర్చడం తదితరు సమస్యలు గురించి ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకోవాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మంత్రి నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్‌కు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతిలో మంత్రి మనోహర్‌ను కలిసిన శ్రీధర్ శాలువా, పుష్పగుచ్ఛంలతో సన్మానించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిండునూరేళ్ళుపాటు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని, రాజకీయపురోభివృద్ధి పొందాలని శ్రీధర్ నాదెండ్లకు తెలిపారు. అనంతరం ఆత్మకూరులో జనసేన పార్టీ పరిస్థితి, ప్రభుత్వ పాలనా విధానాలు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సాధిస్తున్న అభివృద్ధి తదితర అంశాల గురించి ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు.

## కోదండరాం స్వామి ఆలయంలో శ్రీరామ నవమి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలకు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ పండితులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు ఖజానా వెంకటశేషయ్య ఆచారి, శివకామి, గోపి, లక్ష్మి, ఇందిరా అశోక్, మీరా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్డుల అందజేత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** 2024-26 సంవత్సరానికి సంబంధించి టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులు కార్యకర్తలకు అందజేయనున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వింజమూరులోని టీడీపీ ప్రధాన కార్యాలయం నందు సభ్యత్వ నమోదు కార్డులు, ట్యాగులు వచ్చాయన్నారు. మండలంలోని 36 బూత్లుకు సంబంధించి సుమారు 11వేల సభ్యత్వ కార్డులు. ట్యాగులు అందాయన్నారు. వీటిని త్వరలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షుల సమక్షంలో కార్యకర్తలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, మతకాల శ్రీనివాసులయాదవ్, చింతనబోయిన శివకృష్ణ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లిపాడులో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలోఉన్న రామేశ్వర వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆదివారం శంబన్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ సీతారాముల కళ్యాణంవేద మంత్రోచ్చారణలతో మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నప్రసాద వికరణ జరిగింది. శ్రీ సీతారాముల కల్యాణం ఉభయ కర్తలు పురిని శ్రీనివాసులు వారి ధర్మపత్ని రమ్యలు వ్యవహరించారు. పూజ నిర్వహణ ప్రధానార్చకులు పాలేటి శశికుమార్ శర్మ, జితేంద్ర శర్మలు చేశారు. రాత్రి గ్రామ ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపంటి వెంకటేశ్వర్లు, చింతపంటి సుబ్రహ్మణ్యం, హరీష్, భక్తులు పాల్గొన్నారు.